నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

శుక్రవారం 3 నవంబర్ 2023 | FRIDAY, NOVEMBER 3, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12




నిర్మల్ ప్రజా ఆశీర్వాద సభా వేదికపై నుంచి అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

## కేసీఆర్ సార్‌కు విన్నపం..



నిర్మల్ ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న మంత్రి అల్లోల

సీఎం సార్.. నిర్మల్ జిల్లాకు అడిగినవన్నీ లేవనకుండా ఇచ్చారు. ఇంకా నాలుగైదు మిగిలి ఉన్నాయి. వాటిని ఆయన దృష్టికి తీసుకొస్తున్న. ప్రభుత్వం ఏర్పడగానే ఇస్తారని ఆశిస్తున్నా. ప్రధానంగా.. నిర్మల్ పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలి. మున్సిపాలిటీకి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద రూ. 100 కోట్లు, స్వర్ణ ప్రాజెక్టు కింద కాలువల లైనింగ్ నిర్మాణానికి రూ.20 కోట్లు, గోదావరి ఎత్తిపోతల పథకం పాత పైప్‌లైన్ స్థానంలో కొత్త పైప్‌లైన్ మార్చడానికి రూ.90 కోట్లు మంజూరు చేయాలని విన్నవించుకుంటున్న.

**- నిర్మల్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**



**ఆశీర్వదించండి :** నిర్మల్‌లో ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న నిర్మల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

# అల్లోలను దీవించండి..

### జన ప్రవాహాన్ని చూస్తేనే బంపర్ మెజార్టీతో గెలుస్తడని తేలిపోయింది..

- 80 వేల మెజార్టీ ఇస్తే నిర్మల్ జిల్లాకు ఇంజినీరింగ్ కాలేజీ వస్తది..
- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కాకపోతే నిర్మల్ జిల్లా సాధ్యం అయ్యేదా..
- కొత్త జిల్లాల ఏర్పాటుతో ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉన్నరు..
- మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాలు చేసినందుకు చేతులెత్తి మొక్కుతున్నరు..
- మారుమూల నాలుగు జిల్లాలకు నాలుగు మెడికల్ కాలేజీలు వచ్చినయ్..
- 'మావ నాటే.. మావ రాజ్'ను నిజం చేసింది బీఆర్ఎస్సే..
- ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించండి..
- నిర్మల్ నియోజకవర్గ 'ప్రజా ఆశీర్వాద సభ'లో ముఖ్యమంత్రి కేసీఆర్

-2లో..

**'అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి.. సౌమ్యుడు,** మంచి మనిషి, నిర్మల్ జిల్లా ప్రగతికి నిరంతరం పరితపించే నాయకుడు. ప్రజాభివృద్ధికి ఎలా తండ్లాడుతాడో నాకు బాగా తెలుసు. ఇవాళ జిల్లా ప్రగతి పథంలో దూసుకుపోతుందంటే ప్రధాన కారణం ఆయనే. మంచినీరు, సాగునీరు ఏ విధంగా తపన పడి తెచ్చుకున్నరో.. నాకంటే మీకే బాగా తెలుసు. అటువంటి ఐకేరెడ్డిని మరోసారి దీవించండి. సభకు వచ్చిన జనాన్ని చూస్తేనే గెలుస్తడని తేలిపోయింది. ఈసారి 80 వేల మెజార్టీ వస్తే కచ్చితంగా జేఎన్‌టీయూ నుంచి ఇంజినీరింగ్ కాలేజీ ఇప్పించే బాధ్యత నాది..' అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉద్ఘాటించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం నిర్మల్ జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని కలెక్టరేట్‌కు వెళ్లే దారిలో గల క్రశ్కర్ ఏరియాలో నిర్వహించిన 'ప్రజా ఆశీర్వాద సభ'లో ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే నిర్మల్ జిల్లా సాధ్యమైందని గుర్తు చేశారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసుకున్నామని, నిర్మల్‌కు కాలేజీ వస్తదని, ఎన్నడన్న ఊహించినమా ఆలోచించాలన్నారు.

**- మంచిర్యాల, నవంబర్ 2(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

# ప్రభం'జనం'

### నిర్మల్‌లో ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్

**నిర్మల్ జిల్లా కేంద్రంలో** గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్ అయ్యింది. జన ప్రభంజనాన్ని తలపించింది. నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, నాయకులు, ప్రజలు వేలాదిగా తరలిరాగా ఆ ప్రాంతం కిక్కిరిసిపోయింది. ఫ్లెక్సీలు.. జెండాలతో పట్టణం గులాబీమయమైంది. ప్రముఖ గాయని మధుప్రియ ఆధ్వర్యంలో తెలంగాణ కళాకారులు ఆటా.. పాటలతో హోరెత్తించగా, విశేష స్పందన వచ్చింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం.. పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజాన్ని నింపింది. ఇక అశేష జనవాహిని చూసి ప్రతిపక్షాలు ఆందోళన చెందుతుండగా, కారు గెలుపు ఖాయమైందన్న అభిప్రాయం ఆయా వర్గాల్లో వ్యక్తమవుతోంది.

**- నిర్మల్, నవంబర్ 2(నమస్తే తెలంగాణ)**

# నేడు భైంసాకు గులాబీ దళపతి

- ముథోల్ 'ప్రజా ఆశీర్వాద సభ'కు రానున్న సీఎం కేసీఆర్
- బైపాస్ రోడ్డు మైదానంలో దద్దరిల్లేలా ఏర్పాట్లు
- పరిశీలించిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పురాణం

.. వివరాలు 1లో



బోథ్ : నామినేషన్ల కోసం ఏర్పాటు చేసిన సహాయక కేంద్రం

# నామినేషన్ల పర్వం

- నేటి నుంచి 10వ తేదీ వరకు స్వీకరణ
- నియోజకవర్గ కేంద్రాల్లోనే దాఖలు
- సర్వం సిద్ధం చేసిన అధికార యంత్రాంగం

.. 1లో